గ్రామాభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

పాత సూర్యాపేటలో సంజీవరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, మార్చి 23: మండలంలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పన్నాల సంజీవరెడ్డి కాంస్య విగ్రహాన్ని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి తన మిత్రుడని, పదేండ్లు సర్పంచ్‌గా పాత సూర్యాపేట అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు కసగాని బ్రహ్మంగౌడ్, పగడాల ఉపేందర్‌రెడ్డి, ముద్దం మధుసూదన్‌రెడ్డి, గోపగాని మల్లయ్య, గునగంటి భిక్షం, మిర్యాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పెండింగ్ డీఏలను ప్రకటించాలి

- మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి

సూర్యాపేట టౌన్/సూర్యాపేట అర్బన్, మార్చి 23: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేటలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షురాలు అరుణ భారతి, కోశాధికారి జి.వెంకటయ్య, నాగేశ్వర్ రావు, బి.ఆడం, బి.రమేశ్, డి.శ్రీనివాసచారి, ఎన్.వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

'సేవా దృక్పథం అలవర్చుకోవాలి'

పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

గరిడేపల్లి, మార్చి 23: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం-1 ఆధ్వర్యంలో మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో రాయినిగూడెం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.నాగార్జున, ఎస్.బాలరాజు, నగేశ్, బి.సైదానాయక్, వలంటీర్లు పాల్గొన్నారు.

సూర్యాపేటలో 'ప్రజా సమైక్యతా ర్యాలీ'

ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష, అభ్యుదయవాదులు

సూర్యాపేట టౌన్, మార్చి 23: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల వామపక్ష పార్టీలు, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో కుల, మత, జాతి, లింగ వివక్షతకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రజా సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి బ్రిటీష్ వారి నుంచి విముక్తి కలిగినా బడా పెట్టుబడిదారులు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు. బీజేపీ విధానాలపై వామపక్షాలు, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు, పార్టీల నాయకులు భద్రయ్య, కొలిశెట్టి యాదగిరిరావు, ఎం.డేవిడ్‌కుమార్, గట్ల రమాశంకర్, తలమల్ల హసేన్, కె.రంగారెడ్డి, రేపాక లింగయ్య, సోమయ్య, ముప్పాని కృష్ణారెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు, ఉప్పల వీరన్న, మట్టిపల్లి సైదులు, వేల్పుల వెంకన్న, నారబోయిన వెంకట్, జె.నరసింహరావు, దనియాకుల శ్రీకాంత్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సూర్యాపేట టౌన్, మార్చి 23: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సువెన్ ఫార్మా యూనిట్ హెడ్ ఎం.రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం సువెన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని దాసాయిగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా దాసాయిగూడెం, వస్త్రంతండా, భానుపురి తండాలకు చెందిన 270 మందికి బీపీ, షుగర్, కార్డియో, గైనిక్, జనరల్ వ్యాధులకు సంబంధించి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ బి.వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ డి.సైదులు, పీజే రాయుడు, పి.వి.రమణ, బి.కృష్ణ, జీవన్‌నాయక్, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తుంగతుర్తి: 9182777638

వంద శాతం వసూలయ్యేనా?

- నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలు లక్ష్యం రూ.1.14 కోట్లు
- ఈ నెల 23 నాటికి రూ.85 లక్షలు వసూలు
- ఇంకా వసూలు చేయాల్సింది రూ.29 లక్షలు
- మిగిలిన గడువు వారం రోజులే

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయం

నేరేడుచర్ల, మార్చి 23: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూలులో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనుండడంతో వంద శాతం పన్ను వసూలుకు కష్ట పడుతున్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో 3,965 గృహాలు, 218 వ్యాపార సముదాయాలు ఉన్నాయి. రోజురోజుకూ కొత్త నిర్మాణాలు పెరుగుతున్నాయి. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ.1.14 కోట్లు ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.85 లక్షలు వసూలు చేశారు. మిగిలిన రూ.29 లక్షల బకాయిల వసూళ్లకు మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండడంతో వంద శాతం పన్ను వసూలు సాధ్యమేనా అనే అనుమానం కలుగుతోంది. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, సిబ్బంది భారీగా కష్టపడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.

నాలుగు బృందాలు

ఆస్తి పన్ను వసూలు కోసం అధికారులు ప్రత్యేక ప్రణాళిక చేపట్టారు. ఇందుకోసం నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. బిల్ కలెక్టర్లతో టీమ్‌కు ముగ్గురు సిబ్బందిని ఏర్పాటు చేసి ఏరియాను బట్టి రోజుకు టార్గెట్‌ను నిర్దేశించి వసూళ్లకు పంపుతున్నారు. ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసి ఆస్తి పన్ను చెల్లించాలని ప్రకటనలు చేస్తున్నా వసూలు కావడం లేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతోనే పన్నులు వసూలు కావడం లేదని పలువురు ఆరోపిస్తుండగా, మరికొన్ని రాజకీయ ఒత్తిళ్ల కారణంగా పన్ను వసూలు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి

ప్రత్యేక దృష్టి సారించాం

ఆస్తి పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టిసారించి ముందుకెళ్తున్నాం. నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టార్గెట్ ఇచ్చాం. పూర్తి స్థాయిలో పన్ను వసూలుకు కృషి చేస్తున్నాం. ప్రజలు, వ్యాపారులు సకాలంలో పన్ను చెల్లించి సహకరించాలి. ఈనెల చివరి వరకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే విధంగా సిబ్బందికి సూచనలు చేయడంతో పాటు మరింత శ్రద్ధ పెడుతాం.

- యడవల్లి అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, నేరేడుచర్ల

క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి : ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, మార్చి 23: యువత క్రికెట్ బెట్టింగ్‌లను మానుకోవాలని ఎస్పీ కె.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఐపీఎల్ ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బెట్టింగ్‌లకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోతారని, కుటుంబాలు రోడ్డున పడుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడితే మళ్లీ కోలుకోవడం కష్టమని, బెట్టింగ్ ముఠాల నుంచి బెదిరింపులు వస్తాయని, జీవితం ఆగం అవుతుందని వివరించారు. ప్రస్తుతం ఇంటర్ కళాశాలలకు సెలవులు, ఒక్క పూట పాఠశాలల దృష్ట్యా విద్యార్థులపై తల్లిదండ్రులు వారిపై దృష్టి పెట్టాలని, వారికి అవసరానికి మించి డబ్బులు ఇవ్వొద్దని, మ్యాచ్‌లు ప్రారంభం అయ్యాక పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు కనిపిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మద్దిరాల, మార్చి 23: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని కుంటపల్లి గ్రామ శివారులో సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని నూజివీడు తాలుకాకు చెందిన చలంచర్ల యాకూబ్ నాలుగు నెలల క్రితం బంధువులతో కలిసి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామంలో మామిడి తోటలో కూలీ పనుల కోసం వచ్చాడు. ఆదివారం మద్దిరాల మండలంలోని కుంటపల్లి గ్రామంలో మరొక పని మాట్లాడుకోవడానికి వచ్చి తిరుగు ప్రయాణం అయ్యాడు. కుంటపల్లి శివారులోని మలుపు వద్ద యాకూబ్ నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. యాకూబ్ బంధువు కొమరగిరి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరన్న తెలిపారు.

అర్ధరాత్రి లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు

సూర్యాపేట టౌన్, మార్చి 23: జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డు డివైడర్ చివరిలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా విగ్రహ ఏర్పాటుకు మున్సిపాలిటీలో తీర్మానం అయిందని, అయితే డీఎంఏ (డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) నుంచి అనుమతులు రావాల్సి ఉందని, అప్పుడే విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాకాకుండా రాత్రికి రాత్రే విగ్రహాన్ని ఎవరో ఏర్పాటు చేశారని, పోలీసు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

వెలిదండలో ఉచిత వైద్య శిబిరం

గ్రామస్తులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గరిడేపల్లి, మార్చి 23: మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రిటైర్డ్ ఎంఈఓ పోటు సీతారామయ్య ప్రారంభించారు. గ్రామస్తులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు మేకల నాగేశ్వరరావు, సాంబయ్య, వెంకటేశ్వర్లు, ఆదూరి కోటయ్య పద్మ, రామయ్య, పీటర్, మాశెట్టి అంజయ్య, యానాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు : ఎస్ఐ

పెన్‌పహాడ్, మార్చి 23: మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు. మండల పరిధిలోని దోసపహాడ్, నాగులపహాడ్, అనాజిపురం మూసీ వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో వాహనాలు వెళ్లకుండా మూసీ చుట్టూ ఆదివారం గాతులు తీయించినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోపికృష్ణ హెచ్చరించారు.

వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులు

మునుగోడు, మార్చి 23 : వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక పథకం కింద కేంద్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఆసక్తి గల మహిళా రైతులు దరఖాస్తు ఫారం వెంట పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్‌లు (టాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), ఫొటోతో ఈ నెల 26లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందించాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉన్నవారే అర్హులని తెలిపారు. రైతులు రాయితీ పోను మిగతా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నల్లగొండ సిటీ, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని లాడ్జిలో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న రూప లాడ్జిలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి (35) విజయవాడ అడ్రస్‌తో గది తీసుకున్నాడు. ఆదివారం ఉదయం 10 గంటల వరకు కూడా గది తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన లాడ్జి సిబ్బంది కిటికీలోంచి చూడగా మృతి చెంది ఉన్నాడు. దాంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. లాడ్జి యాజమాన్యం అతడి పూర్తి అడ్రస్, ఆధార్‌కార్డు లేకుండానే గదిని కేటాయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం

మిర్యాలగూడ రూరల్, మార్చి 23 : మండలంలోని ఐలాపురం గ్రామానికి చెందిన బానోతు రాజేశ్ (21) కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ఈ నెల 15 తేదీన తన అమ్మమ్మ ఇంటికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించక పోవడంతో రాజేశ్‌తండ్రి శ్రీనివాస్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, మార్చి 23: మండల పరిధిలోని ముకుందాపురం 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్ ఏర్పాటు పనులు చేపడుతున్నందున సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్‌చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖానాపురంలో చోరీ

అనంతగిరి, మార్చి 23: మండలంలోని ఖానాపురం గ్రామంలో పట్టపగలే రెండు ఇండ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన తొర్రికొండ కృష్ణకుమారి, కొంగర గంగ శనివారం ఇండ్లకు తాళాలు వేసి వ్యవసాయ కూలీ పనుల నిమిత్తం వెళ్లారు. పనులు ముగించుకొని రాత్రి తిరిగి ఇండ్లకు వచ్చేసరికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆదివారం విచారణ చేపట్టారు. ఇద్దరి ఇండ్లలోనూ బంగారం, నగదు చోరీకి గురైనట్లు సమాచారం.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూర్.ఎస్, మార్చి 23: రామన్నగూడెం గ్రామానికి చెందిన బత్తుల విష్ణు అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్ ద్వారా ఆదివారం అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని అన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూర్.ఎస్, మార్చి 23: మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తండు రాములు ఆదివారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో ఆయన చేతులు, కాళ్లు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

ఐక్యతకు ప్రతీక జాన్‌పహాడ్ దర్గా

- మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రార్థనలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

పాలకవీడు, మార్చి 23: హిందూ, ముస్లిం ఐక్యతకు జాన్‌పహాడ్ దర్గా ప్రతీక అని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి జాన్ పహాడ్ దర్గాను సందర్శించి సైదులు బాబా సమాధుల వద్ద మంత్రులు ప్రత్యేక చాదర్‌ను సమర్పించారు. అనంతరం ప్రార్థనలో పాల్గొన్నారు. ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, పద్మావతి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జయవీర్‌రెడ్డి, బాలునాయక్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్: స్థానిక ఉస్మానియా మసీదులో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాంక్షలను తెలిపారు.

'రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, మార్చి 23: పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుంటే రైతులు, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు, పోకల ఆంజనేయులు, పంగ సైదులు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

'బీమా సౌకర్యాన్ని రైతులు వినియోగించుకోవాలి'

మేళ్లచెర్వు, మార్చి 23: మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ సహకారంతో రైతులకు కల్పిస్తున్న వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మన గ్రోమోర్ మేనేజర్ బాణోతు రవినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రైతులే కాకుండా 18 నుంచి 60 ఏండ్ల వయసున్న ప్రతి ఒక్కరూ ఏడాదికి రూ.100 చెల్లించి ఈ బీమా సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

నాగారం, మార్చి 23: మండలంలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మర్రిపల్లి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. ఆయనతో పాటు పదో తరగతి చదివిన మిత్రులు ఆదివారం శ్రీనివాస్ కుటుంబానికి రూ.31 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సురేశ్, చంద్రకాంత్, చందర్, రామకృష్ణ, అంజయ్య, లింగయ్య, శ్రీను, రవి, లింగమల్లు, మల్లయ్య, నరేశ్, బాలరాజు, ఖాజమ్మ, సునీత, రాములు, వీరయ్య, సైదులు, ప్రసాద్ పాల్గొన్నారు.

'క్షయ నిర్మూలనకు పాటుపడాలి'

2కే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు

సూర్యాపేట టౌన్, మార్చి 23: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఆ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మామిడి నరేశ్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని 'టీబీ వ్యాధిని అరికడుదాం.. దేశాన్ని కాపాడుదాం' అనే నినాదంతో జిల్లా కేంద్రంలోని వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం 2కే మారథాన్ రన్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు తగ్గకుండా దగ్గు, ఆయాసం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, దగ్గినప్పుడు రక్తం కారడం వంటి లక్షణాలు ఉంటే క్షయగా నిర్ధారించవచ్చని చెప్పారు. అనంతరం క్షయ వ్యాధిపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణయాదవ్, బయ్య దయాకర్‌యాదవ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, పర్యావరణ ఇంజినీర్ శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్, యోగా గురువు నాగేశ్వర్‌రావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నా.రు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు నివాళి

సూర్యాపేట టౌన్: మినీ ట్యాంక్‌బండ్‌పై 2కే రన్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కోదాడ: భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజా చైతన్య వేదిక బాధ్యులు

సూర్యాపేట టౌన్/కోదాడ/నేరేడుచర్ల, మార్చి 23: స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరులు భగత్